

# మనిషి

కట్నేని వెంకట కృష్ణారావు

"బాబూ! ధర్మం చెయ్యండి బాబూ. మీకు పున్నెముంటుంది. అన్నా! ఒక్క పైసా ధర్మం చెయ్యి. అక్కా! ఒక్క అయిదు పైసా లియ్యి."

ఒక ఇరవై ఏళ్ళ అమ్మాయి బ స్సెక్కింది అడుక్కుంటూ. సీటు సీటు దగ్గరా ఆగుతూ చివరకు నేను కూర్చున్న చోటుకు వచ్చింది. ఆ అమ్మాయి చెయ్యి చాపగానే ఓ ఇరవై పైసల నాణెం జేబులోంచి తీసి ఇచ్చి పక్కన కూర్చున్న ఆయన వంక కాస్త గర్వంగా చూశాను.

ఆ అమ్మాయి నా పక్కన కూర్చున్న ఆయన ముందు చేయి చాపింది. మామూలుగానే పొమ్మన్నట్టు తలూపా డాయన.

"బాబూ! ఒక్క పైసా ఇయ్యి బాబూ! కడుపు మాడిపోతాంది బాబూ!" కదలకుండా దీనంగా అడిగిం దా అమ్మాయి.

"పొమ్మన్నానా?" కసిరా డతను.

ఆ అమ్మాయి దీనంగా ఓ చూపు చూసి కదిలిపోయింది.

కళ్ళనిండా అసహ్యాన్ని నింపుకుంటూ అతని వంక చూశాను. అదేం పట్టించుకోనట్టు చేతిలో ఉన్న పేపరు చదవటంలో నిమగ్నుడైపోయా డతను.

విజయవాడ నుంచి విశాఖపట్నం పోయే బస్సది. విజయవాడ నుంచి ఆయనా, నేనూ పక్క పక్కనే కూర్చుని ప్రయాణిస్తున్నాం. విజయవాడలో బయలుదేరిన దగ్గర్నుంచీ చూస్తున్నాను. విజయవాడ బస్ స్టాండ్‌లోనూ, ఆ తరువాత ఇప్పుడు ఈ ఏలూరు బస్ స్టాండ్‌లోనూ ఎంతోమంది ముష్టివాళ్ళు వచ్చారు. బస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ ఎంతో కొంత ఇచ్చారు వాళ్ళకు. ఈయన మాత్రం ఒక్కరికీ పైసా విదల్చలేదు. మహా పిసినారిలా ఉన్నాడు. డ్రెస్ చూస్తే మళ్ళీ బాగా డబ్బున్న వాడిలానే ఉన్నాడు. అయినా ఇంకా పైసా పైసా కూడబెట్టి మేడలు కట్టాలనేమో! ముష్టివాడి కో అయిదు పైస లిస్తే ఈయనగారి సంపదంత కరిగిపోతుందా, ఏమిటి? ప్రాణా లెగిరిపోత యన్నట్టు పైసా విదల్చడు. చచ్చేటప్పుడు ఇలా పైసా పైసా కూడబెట్టిందంత మూటలు కట్టుకుని మరీ పోతాడు కాబోలు! ముఖం చూడ్డానికే కంపరంగా ఉంది. పక్కనే తగలడ్డాడు కదా! తాకుతుంటేనే ఒళ్ళంత తేళ్ళూ, జెర్రులూ పాకుతున్నట్టుంది. కొద్దిగా పక్కకు జరిగి ముడుచుకున్నట్టుగా కూర్చున్నాను.

బస్సు రాజమండ్రి బస్ స్టాండ్‌లో ఆగి, మళ్ళీ బయలుదేరింది. రాజమండ్రిలోనూ అంతే - పైసా విదల్చలేదు మహానుభావుడు!

బస్సు గండేపల్లి దాటింది. ఓ రెండు కిలోమీటర్లు పోయిందో, లేదో బ స్సాగిపోయింది. ఏమయిందా అనుకుంటూ బయటకు చూశాను. నా పక్కాయన కూడా కిటికీలో తల పెట్టి చూస్తున్నాడు.

ముందు ఆక్సిడెంటైంది. లారీ, బస్సు గుద్దుకున్నాయి. ఆ బస్సు కండక్టరు మా బస్ డ్రైవర్‌తో ఏదో మాట్లాడుతున్నాడు. బస్‌లో ఉన్న వాళ్ళందరం అతను చెప్తున్నది ఆసక్తిగా, ఆత్రతగా వినసాగాం.

'అరగంట క్రితం ఆ ఆక్సిడెంటైంది. లారీ డ్రైవరూ, క్లీనరూ, పత్తా లేకుండా పారిపోయారు. బస్ కండక్టరు కొద్ది గాయాలతోనే తప్పించుకోగలిగాడు. బస్ డ్రైవరూ, నలుగురైదుగురు ప్రయాణికులూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. వెంటనే హాస్పిటల్‌లో చేర్చాలి. అర్ధరాత్రేమో బస్సులు రావడం లేదు. లారీలు ఆపకుండా పోతున్నారు. మా బస్ వెనక్కు తిప్పి గాయపడిన వాళ్ళను తీసుకొని రాజమండ్రి గవర్నమెంటు హాస్పిటల్‌లో చేర్చాలి. ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలు పోతాయి. ఇదీ ఆ కండక్టర్ చెప్పిన మాటల సారాంశం.

'డ్రైవర్ మా వంక తిరిగాడు. అతను చెప్పబోయే దేమిటో మాకు అర్థమైంది. బస్ వెనక్కు తిప్పి వాళ్ళను ఎక్కించుకుని వెళ్తా నంటాడు. అసలే లాంగ్ జర్నీ చేస్తున్న వాళ్ళం. నా మట్టుకు నేను అందుకు సిద్ధంగా లేను. ఎప్పుడు వెళ్ళి విశాఖపట్నంలో వాలుదామా అనిపిస్తోంది. మధ్యలో ఇది. ఇది తగులుకుంటే చాలా తతంగం ఉంటుంది. మిగిలిన ప్రయాణికులకు కూడా అదే అభిప్రాయం ఉన్నట్టుంది. అందరూ బస్‌ను వెనక్కు తిప్పొద్దన్నట్టుగానే మాట్లాడడం మొదలుపెట్టారు. డ్రైవర్ ఆలోచిస్తున్నాడు.

నా పక్కాయన లేచి నిల్చున్నాడు. 'ఇక వీ డొక్కడు మాట్లాడడం తక్కువైపోయింది' అనుకున్నాడు.

"చూడండి. అవతల అయిదారుగురు ప్రాణాలు పోయే స్థితిలో ఉన్నారు. వాళ్ళకు వెంటనే వైద్య సహాయం అందిస్తే కచ్చితంగా బతుకుతారు. మన కందరకూ అర్జెంటు పను లున్నాయి. తెల్లవారేసరికి విశాఖపట్నంలో ఉండాలి. లేకపోతే మనలో కొందరికి చాలా నష్టం కూడా రావచ్చు. నిజమే. కాని, ప్రాణాలకన్నా ఏదీ ఎక్కువ కాదు. కొద్దిసేపు వాళ్ళు మన ఆత్మీయులే అనుకోండి. మన అక్కో, అన్నో తండ్రో, తల్లో ప్రాణాలు కోల్పోయే స్థితిలో ఉంటే అర్జెంటు పను లున్నాయని విదిలించుకుని వెళ్ళిపోగలమా! ఆలోచించండి."

"చాల్లేవయ్యా, కూర్చో కూర్చో." వెనకనుంచి ఎవరో అరిచారు. నా అభిప్రాయం కూడా అదే. అదే అభిప్రాయాన్ని కళ్ళలో ప్రతిఫలిస్తూ అతని వంక చూశాను చిరాగ్గా.

అతను కూర్చోలేదు. "సరే. మానవత ఉన్న వాళ్ళ కర్తవ్యం ఏమిటో చెప్పాను. తరువాత మీ ఇష్టం. నేను మాత్రం వీళ్ళ నిలా వదిలేసి పోలేను. నే నిక్కడ దిగిపోతాను." బాగ్ అందుకుని డోర్ తీశాడు.

## నాటి స్ఫూర్తి

## జమ్మలమడుగు గాంధీ


మా తండ్రిగారు కీ.శే. భాస్కరరామ శాస్త్రి గాంధేయవాది. తామ్రపత్ర గ్రహీత. ఆయన మదనపల్లి థియోసాఫికల్ కళాశాలలో బి.ఏ. చదువుతున్న రోజుల్లో [1929-31] సంఘ సంస్కరణల దిశగా ఆకర్షితులయ్యారు. వీరేశలింగంగారి ప్రభావంతో ఆయన మా మేనత్తకు పునర్వివాహం జరపడానికిగానూ విఫల ప్రయత్నాలు కూడా చేశారు.

గాంధీ గారి పిలుపు మేరకు ఆలిండియా హరిజన దినోత్సవాన్ని జమ్మలమడుగులో అట్టహాసంగా జరిపారు. పాత వస్త్రాలను సేకరించి హరిజనులకు పంచే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగారు. తాలూకా హరిజన సేవా సంఘాన్ని స్థాపించి ఆయనే సెక్రటరీగా పని చేశారు. అస్పృశ్యతా నివారణ గురించి ఎన్నో సభలను ఏర్పాటు చేశారు.

మా నాన్నగారి కృషిని గుర్తించిన శ్రీ తెన్నేటి సత్యనారాయణ గారు రాజమండ్రిలో అస్పృశ్యతా నివారణ ప్రచారానికిగానూ ప్రత్యేకంగా పిలిపించారు. అక్కడ ప్రచార కార్యక్రమాలను ముగించుకుని జమ్మలమడుగు వచ్చిన తరువాత ఆయన హరిజన బాలుర కోసం ఒక పాఠశాలను స్థాపించారు. ఆ తరువాత రాష్ట్ర హరిజన సేవా సంఘం వారి సహాయంతో హరిజన బాలుర కోసం హాస్టలు కూడా స్థాపించారు. నాటి ఆయన విద్యార్థు లెందరో మంచి మంచి ఉద్యోగాలు సంపాదించుకున్నారు.

ఒకపక్క హరిజన సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూనే మరో పక్క కాంగ్రెసు పార్టీ కార్యకలాపాల్లో కూడా ఆయన చురుగ్గా పాల్గొంటూ ఉండేవారు.

రెండవ ప్రపంచయుద్ధ కాలంలో రెవిన్యూ అధికారులు యుద్ధ నిధి వసూలుకు బయలుదేరారు. తాలూకా కాంగ్రెస్ కార్యదర్శిగా మా నాన్నగారు యుద్ధ 'నిధికి వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించారు. అప్పటి మా జిల్లా కలెక్టరు శ్రీ శివశంకర్ [ఐ.సి.ఎస్.] మర్యాదగా యుద్ధ నిధికి వ్యతిరేకంగా మీరు చేస్తున్న ప్రచారం మా పనిని కుంటుపడేలా చేస్తోంది. కాబట్టి మీ ప్రచారాన్ని మానుకోమ్మ'ని లేఖ రాసి పోలీసుల చేతికి ఇచ్చి పంపారు. "ఎట్టి పరిస్థితుల్లోనూ నా ప్రచారాన్ని ఆపను" అని మా నాన్నగారి జవాబు. దాంతో మా నాన్నగారిపై ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళ నిఘా ప్రారంభమయింది. అనుక్షణం వారు మా నాన్నగారిని అనుసరిస్తూ ఆయన



కార్యక్రమాలనూ, ఉపన్యాసాలనూ నోట్ చేసుకోవడం ప్రారంభించారు. కొన్నాళ్ళ తరువాత అరెస్టు వారంటు పుట్టింది. ఆ సమయంలో ఇంట్లో ఒక్క పైసాగానీ, శేరు బియ్యంగానీ లేవు. నేను పసిబిడ్డను. నిద్రకు ఉపక్రమిస్తున్న మా నాన్నగారిని ఉన్నపళాన పోలీసులు తీసుకు వెళ్ళిపోయారు.

సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ రాయలసీమలో మ రెవ్వరికీ విధించని శిక్ష 18 మాసాల కఠిన కారాగారవాసాన్ని, 50 రూపాయల అపరాధ రుసుమునూ విధించారు. ఆ 18 నెలలు వేలూరు, కోయంబత్తూరు, తిరుచినాపల్లి, అల్లీపురం జైళ్ళలో గడిపి 1941లో విడుద లయ్యారు. అపరాధ రుసుమును ఆయన స్నేహితుడు శింగనమల రంగప్ప కట్టి సాయపడ్డారు.

క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా నాన్నగారి కార్యకలాపాలు రహస్యంగా కొనసాగాయి. అయితే ఒకరోజు రాత్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉరుముపాటున మా ఇంటి సోదాకు వచ్చి, ఉద్యమానికి సంబంధించిన కరపత్రాలను చేజిక్కించుకున్నాడు. ఆ ఆధారంతో మా నాన్నగారిని మళ్ళీ అరెస్టు చేశారు.

ఆనాటి జమ్మలమడుగు డిప్యూటీ సూపరింటెండెంట్ మా నాన్నగారితో "స్వరాజ్యం రానుంది. నీవు నాకు మొగుడివి అవుతావు" అని అన్నారట. ఒక సంవత్సర కాలం శిక్షను విధించారు. ఈసారి జైలులో దుర్భరమైన జీవితాన్ని గడిపారు. ఒకసారి తప్పించుకుపోవడానికి ప్రయత్నిస్తున్నా రనే అభియోగంతో మా నాన్నగారితోపాటు ఇతర ఖైదీలపై లాఠీ చార్జి జరిగింది. ఆ రోజు ఖైదీలు నరకం ఎలా ఉంటుందో తెలుసుకున్నారు. ఆ ఖైదీల్లో కొందరికి దెబ్బల ఫలితంగా జబ్బులు చేశాయి. కొందరు మరణించారు కూడా.

ఆ సంవత్సరం శిక్షా కాలం పూర్తి అయినా పోలీసులకు మా నాన్నగారిని విడుదల చేయడానికి మనసు ఒప్పలేదు. డిటెన్యూగా తంజావూరు జైలుకు పంపారు. 1945 సంవత్సరంలో యుద్ధం ముగిసిపోవడంతో విడుదల చేశారు.

ఎలాంటి ఆస్తిపాస్తులు లేని మా నాన్నగారు నాలుగేళ్ళపాటు-జైలు శిక్షను అనుభవించారు. ఆ సమయంలో నాన్నగారి మిత్రులు నెలకు 15 రూపాయల చొప్పున మా కుటుంబానికి అందించి సాయపడ్డారు. మా నాన్నగారిని జమ్మలమడుగు ప్రజలు 'జమ్మలమడుగు గాంధీ' అని పిలుస్తుండేవారు.

- భాస్కర భారతీదేవి

[తిరుపతి]

డ్రైవర్ ఆలోచన పూర్తయినట్టుంది. "మీరు దిగక్కర్లేదు సార్!" అతనితో అని మా వంక తిరిగాడు.

"చూడండి సార్! అది మా బస్. ఆ బస్‌లో వాళ్ళు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ఈ రోడ్డులో మరో గంటవరకూ మరో బస్ రాదు. ఒకవేళ రాజమండ్రికి ఫోన్ చేయించి బస్ తెప్పించినా, హాస్పిటల్‌కు ఫోన్ చేసి ఆంబులెన్స్ తెప్పిద్దామన్నా ఫోన్ ఎక్క డుందో వెదికి చెయ్యడానికీ, ఆ తరువాత ఆ బస్సో, ఆంబులెన్సో రావడానికీ కనీసం గంటైనా పడుతుంది. ఆ గంటలో ఏమౌతుందో ఎవరికి తెలుసు. వాళ్ళకు సహాయం చేయవలసిన బాధ్యత సాటి మనుషుల మైనందుకు మ నందరికీ ఉంది. అందువల్ల మీ రంతా నాకు సహకరించాలి. తప్పదు. ఇక్కడి కో కిలోమీటవు దూరంలో ఓ హొటలు ఉంది. దయ ఉంచి మీ రందరూ అక్కడ ఉంటే, నేను వీళ్ళను రాజమండ్రి హాస్పిటల్‌లో చేర్పించి తిరిగి వస్తాను. దీని కంతటికీ ఓ రెండు, మూడు గంటలు పట్టవచ్చు. మరో ప్రార్థన. గాయపడిన వాళ్ళు తప్ప ఆ బస్‌లో ఎవరూ లేరు. బాగా ఉన్న వాళ్ళంతా ఏ లారీయో ఎక్కి వెళ్ళిపోయుంటారు. అందువల్ల మీలో కొందరు వాలంటరీగా ముందుకు వస్తే వాళ్ళను మన బస్‌లోకి ఎక్కించుకుని తీసుకువెళదాం" అన్నాడు.

ముక్కుతూ, మూలుగుతూ "సరే" నన్నా రందరూ చివరకు. అంతకంటే గత్యంతరం లేదు కదా. మానవత్వం అంటూ ఓ సెంటిమెంటు వచ్చి పడింది. అదీగాక ఒకే సంస్థకు చెందిన బస్సు లివి. డ్రైవరుకూ బాధ్యత ఉంది. డ్రైవరు మాట్లాడకుండా ఉంటే పోదా మనుకున్నాం. ఈ మహాశయుడు డ్రైవరుకు పురెక్కించాడు. గుర్రుగా చూశాం అతని వంక.

"సర్లే. మీరు వీళ్ళను ఆ హొటల్లో దించి, బస్ వెనక్కు తిప్పుకురండి. నే నిక్కడ వీళ్ళను కనిపెట్టుకుని ఉంటాను." దిగిపోయా డతను.

బస్ బయలుదేరి మల్లేపల్లిలో రోడ్డు సైడున ఉన్న ఓ పాక హొటలు ముందు ఆగింది. తిట్టుకుంటూ తిమ్ముకుంటూ లగేజీ తీసుకుని దిగిపోయారు చాలామంది. బస్‌లో నాతోపాటు అయిదుగురం మిగిలాం. నేనూ దిగిపోదును కాని, ఈ పిసినారి మహాశయుడు ఇలా, ఇంత ఉదారంగా ప్రవర్తించడం చాలా విచిత్రంగా ఉంది. ఇదేదో పూర్తిగా చూడాలనే బస్‌లో ఉండిపోయాను.


బస్ వెనక్కు తిరిగింది. ఏక్సిడెంట్ జరిగిన స్థలానికి చేరుకొని గాయపడిన వాళ్ళనూ, కండక్టరునూ తీసుకొని రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్‌కు చేరుకున్నాం.

అర్ధరాత్రి కదా! నిశ్శబ్దంగా ఉన్న ఆ వాతావరణంలో మా రాకతో హడావిడి ప్రారంభమైంది. ఈ మహాశయుడు కాస్త పేరున్న వాడిలానే ఉన్నాడు. ఈయన్ని చూడగానే డాక్టర్లు, నర్సులు ఎలర్ట్ అయిపోయి విష్ చేస్తూ బాగా గాయపడిన వా ళ్ళందర్నీ ఆపరేషన్ థియేటర్‌కు తీసుకుపోయారు. మరో అరగంటకు ఓ డాక్టరు హడావిడిగా బయటకు వచ్చాడు. గాయపడిన వాళ్ళలో ఒకతనిది చాలా రేర్ గ్రూపు రక్త మట. ఆ గ్రూపు రక్తం హాస్పిటల్‌లో లేదు. చుట్టుపక్కల బ్లడ్ బాంకులకు ఫోన్ చేసినా ప్రయోజనం లేకపోయిందట. వెంటనే ఆ గ్రూపు రక్తం అతనికి ఎక్కించకపోతే అతను చనిపోతాడు. ఆ రక్తం గ్రూపు పేరు చెప్తూ మాలో ఎవరికైనా ఆ గ్రూపు రక్తం ఉంటే, బ్లడ్ డొనేట్ చెయ్యమని రిక్వెస్టు చేశా రాయన.

మొహామొహాలు చూసుకున్నాం. నిజానికి నా

# హామేషా తామేషా

డా॥ మహీధర నళినీమోహన్




## చెప్పినట్లు చేసే అగ్గిపెట్టె

ఈ గమ్మత్తు చేయడానికి కావలసిన సామగ్రి - 1. మామూలు అగ్గిపెట్టె [2] సూదీ, దారం.

అగ్గిపెట్టె ట్రేలో ఒక వైపు నుంచి రెండో వైపుకు వచ్చిన దారం ప్రేక్షకులకు చూపించు. దారాన్ని అటూ, ఇటూ లాగి చూపించు. ఆ దారపు రెండు కొనలూ చెరో చేతిలోనూ పట్టుకుని దారాన్ని నిట్టనిలువుగా ఉంచి, ఆ దారం మీదుగా అగ్గిపెట్టె కిందకి జారడం చూపించు. ఇందులో ఆశ్చర్య మేమీ లేదు. బరువు వల్ల అగ్గిపెట్టె పై నుంచి కిందికి జారడం సహజమే కదా! ఇలాగే రెండు మూడు సార్లు అగ్గిపెట్టెను పై నుంచి కిందకు జారనిచ్చి, సగం దూరం జారాక "ఆగు!" అని గట్టిగా ఆజ్ఞాపించు. వెంటనే అగ్గిపెట్టె ఆగి, త్రిశంకుస్వర్గంలో వేలాడుతూ ఉంటుంది. కొంతసేపు అక్కడ ఉండనిచ్చి "దిగు!" అని ఆజ్ఞాపించు. మళ్ళీ అగ్గిపెట్టె కిందికి జారడం మొదలుపెడుతుంది.

నువ్వు ఆగమంటే ఆగడం, దిగమంటే దిగడం చేస్తున్న అగ్గిపెట్టె వంక ఆశ్చర్యపడుతూ చూసి, చప్పట్లు కొడతారు ప్రేక్షకులు.

### చేసే విధానం:

సూదిలోకి దారం ఎక్కించి, అగ్గిపెట్టె ట్రేలో ఒక వైపు నుంచి రెండో వైపుకి వచ్చేటట్లు దారాన్ని లాగాలి. ఆ దారపు కొనలకు జారిపోకుండా అగ్గిపుల్ల ముక్కలు కట్టాలి. ట్రేలో ఒక వరస అగ్గిపుల్లలు పేర్చాలి. ఒక అగ్గిపుల్లను కొద్దిగా విరిచి ట్రే మధ్యలో అడ్డంగా బిగువుగా పట్టేటట్లు అమర్చాలి. పైన చెప్పిన దారం ఈ అడ్డుపుల్ల కింద నుంచి వెళ్ళాలి. ఆ తరువాత మరో వరస అగ్గిపుల్లలు పేర్చాలి - అడ్డపుల్ల కనిపించకుండా. ఇప్పుడు ఈ ట్రేని అగ్గిపెట్టె గుల్లలో మామూలుగా దూర్చు.

ఇప్పుడు దారపు కొనలు చేరొక చేతితోనూ పట్టుకుని, దారం నిట్టనిలువుగా ఉంచాలి. బరువు వల్ల అగ్గిపెట్టె సహజంగానే పై నుంచి కిందికి జారుతుంది. దారాన్ని బిగిసేలా లాగి పట్టుకుంటే అగ్గిపెట్టె ఆగిపోతుంది. దారం వదులు చేస్తే మళ్ళీ కిందికి జారుతుంది.

బిగించడం వల్ల దారం అడ్డుపుల్లకి ఒరుసుకుని కిందకు జారడం ఆగిపోతుంది. వదులు చేసినప్పుడు దారానికి ఘర్షణ లేక సులభంగా కిందికి జారుతుంది.

మీ స్నేహితులకి ఈ అసలు కారణం తెలియనివ్వకూడదు. మీ మంత్రబలం వల్లనే అగ్గిపెట్టె మీ ఆజ్ఞలను పాటిస్తోందని చెప్పాలి.

మీ స్నేహితులు ఈ అగ్గిపెట్టెను పరీక్షిస్తామని పట్టుబడితే "దానికేముంది, చూసుకోండి" అని పెట్టె తెరిచి చూపించండి. కాని చూపించే ముందు ట్రేని వేళ్ళతో నొక్కితే వెడల్పు పెరిగి అడ్డుపుల్ల జారి పడిపోతుంది. విరిగిన పుల్లలు పెట్టెలో ఉంటూ ఉండటం మామూలే కనుక మీ స్నేహితులు అనుమానించరు. వాళ్ళు చెయ్యబోతే పనిచెయ్యదు. మీ రహస్యం అభేద్యంగా మిగిలిపోతుంది.

- డా. మహీధర నళినీమోహన్

రక్తం గ్రూపు అదే. కాని రక్తం ఇవ్వగలనా? ఇప్పటికే దారిన ఉన్న చెత్తను నెత్తికి తెచ్చుకున్నా ననిపిస్తోంది. అందరిలాగే ఆ మల్లేపల్లిలో ఆ పాక హెూటల్‌లోనే ఉండిపోతే, ఏ లారీ ఎక్కేసినా హాయిగా మామూలు టైంకే విశాఖపట్నం చేరిపోదును. ఇంతకూ నే నెప్పుడూ రక్తదానం చెయ్యలేదు. అసలే అవతలివాడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు కనుక కాస్త ఎక్కువగానే రక్తం ఇవ్వవలసి ఉంటుంది. రక్తం అలా ఇచ్చేస్తే నాకు నీరసం రాదూ? నా దసలే బక్క ప్రాణం. రక్తం తక్కువై నా కేదైనా అయితే ఏం గతి? నామీదే ఆధారపడ్డ నా భార్యా, పిల్లల గతేమిటి? తల దించుకు కూర్చున్నాను.

ఆ మహాశయుడే లేచి డాక్టరు వెంట లోపలకు నడిచాడు. మహానుభావుడిదీ ఆ గ్రూపు రక్తమే కాబోలు. ఈయన పక్క ఇంతసేపు కూర్చున్నా పేరే కనుక్కోలేదు నేను. ఈయన ప్రవర్తన అంతా విచిత్రంగా ఉంది. ముష్టివాడికి పైసా విదిలించనివాడు రక్తం ఇవ్వడానికి బయలుదేరుతున్నాడు.

బస్ డ్రైవరూ, ఇతర ప్రయాణీకులూ అవసరమైన వివరా లిచ్చి వెళ్ళిపోయారు. 'అయిన ఆలస్యం ఎలానూ అయింది గదా ఈ మహాశయుడి గురించి. మరి కాస్త తెలుసుకునే వెళదాం' - అనుకుంటూ ఉండిపోయాను. ఎంతయినా ఇన్వెస్టిగేటివ్ రైటర్‌ను - ఆ బుద్ధి పోదు.

పక్కన వార్డుబోయ్ అనుకుంటాను. నుల్చుని ఉన్నాడు. ఆయనతో పాటు లోపలికి వచ్చేటప్పుడు ఈ వార్డ్‌బోయ్ ఆయనగారికి విష్ చేయడం చూశాను. బహుశా ఈయనగారి గురించి ఇతనికి కొంతైనా తెలిసి ఉండాలి. అందుకే వార్డ్ బోయ్‌తో మాటలు కలిపాను.

"ఆయ నెవరు?" అనగానే ప్రారంభించాడు - "ఆయన దేవుడు కదండీ!" అంటూ, అతను. చెప్పిన దాని ప్రకారం ఆయన పేరు రాజశేఖరరావు. బాగా ధనవంతుడు. పలుకుబడి ఉన్నవాడూను. బీదలపైన ప్రేమ, కరుణ ఉన్నవాడు. అందరికీ ఉపకారం చేసేవాడు. బీద విద్యార్థులకు చదువు చెప్పిస్తూ ఉంటాడు. కష్టపడేవాడికి పని కల్పిస్తూ ఉంటాడు. ఆధారం లేనివారికి ఆధారం చూపిస్తుంటాడు. సంవత్సరాని కోసారి లక్ష వరకూ ఈ హాస్పిటల్‌కు విరాళం ఇస్తూ ఉంటాడు. ఎన్ని ధర్మ కార్యాలు చేస్తూ ఉంటాడో ఆయనకే తెలీదు. అలా లెక్క వేసుకునే మనిషి కూడా కాదు. అయితే ఆయన సోమరితనం మాత్రం సహించడు. సోమరులను ఆరడుగుల దూరాన్నే ఉంచుతాడు. ఇదంతా చెప్పి ఆ వార్డు బోయ్ ముగింపుగా ఇలా అన్నాడు "ఎవరైనా ఆయన్ను చెడ్డవాడంటే ఆ అన్నవాడు కచ్చితంగా సోమరిపోతు అయి ఉండాలి. లేకపోతే ఆయన సంగతి తెలీనివాడైనా అయి ఉండాలి."

నా కిప్పుడు అంతా అర్థమైంది. బస్సులోనూ, బస్ స్టాండ్లలోనూ అడుక్కోవడానికి వచ్చిన వాళ్ళందరూ యుక్తవయసులో ఉన్నవారే. ఆరోగ్యంగా ఉన్నవాళ్ళే. ఏ పని అయినా చేసుకొని బతకగల శక్తి ఉండి కూడా వాళ్ళలా అడుక్కుంటున్నారంటే వాళ్ళను ఏమనాలి? అసలు అలాంటి వాళ్ళను ప్రోత్సహిస్తూ దానం, ధర్మం అంటూ డబ్బులిస్తున్న నాలాంటి వాళ్ళను ఏమనాలి? వాళ్ళకు పని కావాలంటే దొరక్కపోదు. ఎంతమంది కూలీ నాలీ చేసుకుని బతకడం లేదు! వయసుడిగిపోయాక కూడా అడుక్కోవడాన్ని సిగ్గులేనితనంగా భావించి, ఎన్నో కష్టాలు పడుతూ కూడా తమ తిండి తాము సంపాదించుకునే వృద్ధుల నెందర్నో చూశాను నేను.

వార్డు బోయ్ మళ్ళీ ప్రారంభించాడు - "ఎవరి వరకో ఎందుకు సార్? పదేళ్ళ క్రితం నేను రోడ్డు సైడున అడుక్కుతింటూ ఉండేవాణ్ణి. ఒక రోజు మామూలుగా అడుక్కుంటూ ఈయన్ని కూడా అడిగాను. నా ముఖంలోకి అలాగే చూస్తూ 'చదువుకుంటావా?' అన్నారు. ఏమనాలో అర్థంకాక తల మాత్రం ఊపాను. అంతే. తీసుకువచ్చి చదువుకుంటా నన్నింతవరకు చదివించారు. ఆ తరువాత ఈ ఉద్యోగం సంపాదించుకున్నాను. ఆయన దయే లేకపోతే ఈసరికి కూడా అడుక్కుంటూ తిరగాల్సిన వాణ్ణి. అప్పట్లో నాతోపాటు అడుక్కునే మరి కొందర్ని కూడా ఈయన చదువు చెప్పిస్తాననో, పని ఇప్పిస్తాను రండనో అంటే వాళ్ళెవరూ ఒప్పుకోలేదు. ఇప్పు డేమైంది? నేను గౌరవంగా తల ఎత్తుకుని బతుకుతున్నాను. వాళ్ళలా అడుక్కుంటూనే ఉన్నారు. దయ అంటే ఇదండీ! పావలా, అర్ధా ఇస్తూ తాత్కాలికంగా వాళ్ళ ఆకలి తీరుస్తూ, వాళ్ళనీ, వాళ్ళ సంతతినీ అలాగే ముష్టివాళ్ళుగా తరతరాలుగా బతకనివ్వడం గొప్పా? లేక వాళ్ళ స్థాయి పెంచి, వాళ్ళ కో గౌరవం కల్పించి వాళ్ళను బాధ్యత కల పౌరులుగా తీర్చిదిద్దడం గొప్పా? మీరే చెప్పండి సార్!"

నాకు ఛెళ్ళున చెంపదెబ్బ తగిలినట్టయింది. బుర్ర తిరిగిపోతోంది. ఆ వార్డ్ బోయ్ చెప్పిందంతా నిజమే. పావలా, అర్ధా ధర్మం చేస్తూ, మనని మనం కర్ణుడితోనూ, శిబితోనూ పోల్చుకుని గర్వపడిపోతూ, వాళ్ళని మాత్రం ముష్టివాళ్ళుగానే ఉంచేస్తున్నాం తరాల నుంచి. శక్తి లేని వాళ్ళకు, వయోవృద్ధులకు, కష్టపడడానికి వీలులేని వికలాంగులకు నలుగురం కలిసి నీడ నివ్వాలి. అలాగే శక్తి ఉన్న వాళ్ళకు పైసా పైసా ధర్మం చెయ్యడం కాకుండా, పని చేసుకుని బతకమని ఫోర్స్ చెయ్యాలి. వాళ్ళు చెయ్యడానికి పని కల్పించాలి. కష్టించి బతకడంలో ఉన్న గౌరవాన్ని వాళ్ళకు రుచి చూపించాలి. వాళ్ళను మన సోదరులుగా దగ్గరకు తీసుకోవాలి.

ఓ అదన్నుడికి రక్తదానం చేసి లోపలి నుంచి వస్తున్న ఆయనకు... ఆ మహానుభావుడికి... రాజశేఖరంగారికి చేతులెత్తి నమస్కారం చేసి తల వంచుకుని బయటకు వచ్చాను. ఆయన గురించి అంత నీచంగా, హీనంగా ఆలోచించిన నాకు ఆయన ముందు అలా తల దించుకుని నుంచునే అర్హత కూడా లేదనిపించింది ఆ క్షణంలో.

అవును మరి! నేను ఈ ఆకారంతో పుట్టినందుకు 'మనిషి'ని. ఆయన ఆయన కున్న స్వభావంతో 'మనీషి!' ★

**ప్రారంభం**

"ఈ ఇల్లాలు ఉండ్రాళ్ళకు బదులు ఉప్మా పెట్టిందేంటి మూషికా?"

"అది ఉప్మా కాదు ప్రభూ! పావం ఈ ఇల్లాలికి ఉండ్రాళ్ళు తయారుచేయడం ఈ ఏడాదే మొదలుపెట్టింది."

- షేక్ బాబ్జీ. [మార్టేరు]

